# సురాపానం

వసువర్మ



నదీతీరాన అటు ఇటు పచార్లు చేస్తున్న రాక్షస కులగురువు ముందర ఒక యువకుడు వచ్చి నిల్చోగానే ఆయన ఆగాడు.

వెంటనే ఆ యువకుడు తన శరీరాన్నంతటిని నేలమీద మోపి ఆయనకు సాష్టాంగ పడ్డాడు. కళ్ళను పెద్దవిగా చే°సి ఆ యువకునివంక చూస్తున్న శుక్రాచార్యుల పాదాలమీద సుగంధ పుష్పాలను ఉంచి, ఆయన రెండు పాదాలను

పట్టుకున్నా డా యువకుడు.

రెండు కళ్ళను మూ సుకుని దివ్య దృష్టితో ఆ యువకు డెవరైంది తెలుసుకున్న ఆయన ముహంలో చిరునవ్వు కనిపిస్తోంది."యువకుడా లే" అన్నాడు శుక్రాచార్యులు.

అతను లేచి నిల్చుని రెండు చేతులూ కట్టుకుని.తల వంచుకుని వినయ విధేయతలతో నిల్చున్నాడు.

"నీ వెవరవు..." అని అడుగుతూ.అక్కడున్న పెద్ద నల్లరాయి మీద కూర్చున్నా డాయన.

"అయ్యా! నా పేరు కచుడు. దేవతల కులగురు పుత్రుడను." అతి మర్యాదగా జవాబు చెప్పి ఆయన పక్కగా వెళ్ళి నిలబడ్డాడు.

"అబద్ధం చెప్పకుండా నిజమే చెప్పావు!" దేవతల గురుపుత్రుడని ఎక్కువ గౌరవంగా ఏమీ మాట్లాడలే దాయన.

కచుడు అట్లాంటి మర్యాద కోసరం ఎదురు చూడలేదు.శుక్రాచార్యులు ఆకాశం వంక చూస్తుంటే.కచుడు ఆయననే చూస్తున్నాడు. అతని ముఖం విచారంతో వాడి ఉంది. తను తండ్రికిచ్చిన వాగ్దానం నిలుపుకునే అవకాశం దొరుకుతుందో. లేదో అనే అతని బాధ అంతా!

"కచా! నువ్వు మా దగ్గరకు వచ్చిన కారణం?" అంటూ అతి కఠినంగా అడిగిన శుక్రాచార్యుల ప్రశ్న అతని హృదయాన్ని గట్టిగా తాకింది. సుత్తిదెబ్బ పడ్డ రాయి పగిలి నట్లుగా అతని హృదయం పగిలింది.

తన మీద పడిన ఆయన వాడిచూపులను ఎదుర్కోలేక తల దించుకున్నాడు కచుడు.తల దించుకునే."అయ్యా! నేను తమ శిష్యుడుగా చేరాలని వచ్చాను."

"మనఃపూర్తిగా ఇష్టపడే వచ్చావా?"

"అవును. స్వామీ!"

"ఏదో ఒక లక్ష్యం లేకుండా నా దగ్గర శిష్యుడుగా చేరడానికి వచ్చి ఉండవు. దేవతల గురుపుత్రుడవైన నువ్వు నా దగ్గర నుంచి ఏం నేర్చుకోవా లనుకుంటున్నావు?"

"అయ్యా! నిజం చెప్పేస్తున్నాను... మీకు తెలిసిన సంజీవిని విద్య నేర్చుకోవాలనే వచ్చాను."

"హా. హా. హ్హా.!" అంటూ ఆయన నవ్విన నవ్వు నదీ ప్రవాహపు హోరునే ఆపేసింది.

కచుడుకి వినుగు రాలేదు.

ఆయన తన సమ్మతాన్ని తెలుపలేదు."నువ్వు ఏదీ దాచకుండా చెప్పినందుకు నాకు చాలా సంతోషంగా ఉంది.కచా! దేవతలు తమ కార్యసిద్ధి కోసరం ఉన్న దున్నట్లు చెప్పకుండా దాచి మాట్లాడుతారు. ఆ విషయం నాకు బాగా తెలుసును. కాని నువ్వు . నీ ధోరణిలోకూడా ఆ ఛాయలు లేవు. నీకు విద్య నేర్పినందువల్ల వచ్చే ఫలితాలేమిటో నాకు బాగా తెలుసును. కాని. నువ్వు సంజీవిని నేర్చుకోవడానికి వచ్చానంటూ నిజం చెప్పినందువల్ల నాకు చాలా సంతోషంగా ఉంది. కాని.కచా. నువ్వు నేర్చుకోవా లనుకున్నది నేను నేర్పడం అంత సులభం అనే అనుకుంటున్నావా?"

"లే దయ్యా లేదు.నేను సులభసాధ్యం అనుకోవడం లేదు. తమరు ముక్కంటివద్ద నుంచి నేర్చుకున్న విద్య మీ దగ్గరనుంచి నేను నేర్చుకోవడం అంత తేలిక అనుకోవడం లేదు.స్వామీ! మీకు నా మీద దయ కలిగి మీ అంతట మీరే నేర్పించేటంతవరకు నేను ఓర్పుగా వేచి ఉంటాను. అయ్యా! తమ మనస్సుకి నచ్చినట్లుగా మీకు నేను శుశ్రూషలు చేస్తాను. నేను దేవతల కులగురు పుత్రుడ నైనప్పటికీ ఇప్పుడు తమ శిష్యుడను. తమ కనుకూలంగా నడుచుకుని తమరిని మెప్పిస్తాను.

నాకు కావాల్సిన విద్య నేను మీ వద్దనుంచి పొందగలననే నమ్మకంతో ఉన్న నన్ను తమ శిష్యునిగా స్వీకరించవలసినదిగా ప్రార్థిస్తున్నాను."


"కచా! కావాల్సింది సాధించా లనుకొంటే అందుకు కావాల్సింది గుండె నిబ్బరము. మనోదృఢము. నా కా రెండు లేకపోయినట్లయితే నే నా మహేశ్వరుని మెప్పించి. సంజీవిని విద్యను సాధించి ఉండేవాడిని కాదు..." అంటూ శుక్రాచార్యులు లేచి నడుస్తూంటే కచుడు ఆయనని అనుసరిస్తున్నాడు.


శుక్రాచార్యులు ఆగగానే కచుడు ఆగాడు. ఆగిన కచుడు తల పైకెత్తి చూసేటప్పటికి దేవకన్యలని మించిన అందమైన దేవయాని అతనికి కనిపించింది.

మెరుపు తీగకు మల్లే హఠాత్తుగా ప్రత్యక్ష్యమైన దేవయాని అతనిని పైనుంచి కిందవరకు తన తీక్ష్ణమైన చూపులతో చూసింది ఒక్క క్షణం!

అతను భూదేవిని చూస్తున్నాడే కాని, గురుపుత్రిని చూసే ధైర్యం చెయ్యలేదు.

రాక్షస కులగురువు తమ కూతుర్ని.కచుని చూశారు."కచా! ఈమె నా ఏకైక పుత్రిక. పేరు దేవయాని." కూతురి వైపు తిరిగి."అమ్మాయీ! దేవతల






గురు పుత్రుడు... పేరు కచుడు. నా దగ్గర శిష్యుడుగా చేరాలని వచ్చాడమ్మా!" పరస్పర పరిచయాలు చేసి ముందుకు సాగాడు రాక్షస కులగురువు.

కచుడు రెండు చేతులు జోడించి గురుపుత్రికి నమస్కరిస్తూ ఆమె వంక చూశాడు. ఆమె ప్రతి నమస్కారం చేస్తూ అతని వంక చూస్తూ నవ్వింది.ఆమె నవ్వులో తను రాక్షస కులగురువు కూతురు ననే అహంభావం కొట్టవచ్చినట్లుగా కనిపిస్తోంది.

తండ్రితోపాటు నడుస్తోంది దేవయాని. వారిద్దరిని అనుసరిస్తున్నాడు కచుడు.

వాళ్ళు ముగ్గురు కుటీరానికి చేరుకునే వరకు ఏమీ మాట్లాడుకోలేదు.

కుటీరం ముందుకు రాగానే శుక్రాచార్యులు కచుని వైపు తిరిగి,"కచా! మనిషి అతి జాగ్రత్తగా కాపాడుకో వలసింది ఏమిటి?" అని అడిగాడు.

"అయ్యా! మనిషి అతి జాగ్రత్తగా కాపాడుకోవలసింది తన ప్రాణాలు!"

"ప్రాణాన్ని మించింది ఇంకేదైనా ఉందా?"

"ఉందయ్యా?"

"ఏమిటయ్యా అది."

"నడత!" అన్న కచుని వెన్ను తడుతూ కూతురి వైపు చూశాడు. ఆమె ఆశ్చర్యంగా వీళ్ళ సంభాషణ వింటున్నది.

"కచా! మనిషికి ముఖ్యంగా ఉండ వలసినవేవి?"

"మర్యాద. తియ్యటి మాట. స్వామీ!"

"ఆడపిల్లలకు ప్రత్యేకంగా ఉండవలసినది ఏమిటి?"

"ఓర్పు!"

అతని సమాధానాలకు తృప్తి పడిన శుక్రాచార్యులు "ఇవాల్టి నుంచి నువ్వు నా శిష్యుడవు. పద లోపలికి!" అంటూ లోపలికి దారి తీశారు.

అట్లా శుక్రాచార్యుని మనస్సులో మంచి స్థానాన్ని సంపాదించుకున్నాడు కచుడు. రాత్రిళ్ళు కుటీరం ముందర ఆరుబయట పడుకుని నిద్రపోయి.తెల్లవారు ఝామునే లేచి కుటీరం ముందర పేడ నీళ్ళు చల్లి. గురువుగారు లేవక ముందరే ఆయన అనుష్ఠానాలు తీర్చుకునేందుకు కావాల్సినవన్నీ సిద్ధం చేసి ఉంచుతాడు. ఆయన స్నానం చేసి రాగానే క్రితం రోజు ఉతికి ఆరేసిన పట్టు వస్త్రాలు ఆయన ధరించేందుకు సిద్ధం చేస్తాడు.

రాక్షస కులగురువు- తన మనస్సులో అనుకున్నది చెప్పేందుకు ముందరే తెలుసుకునే సామర్థ్యం కచుని వద్ద ఉన్నట్లుగా తెలుసుకున్నాడు.

దేవయాని. కచుడు ఇద్దరు పోటీపడుతూ ఆయనకు సేవలు చేస్తున్నారు. ఇద్దరూ కలిసి వేదాంత. తర్క. మీమాంస శాస్త్రాలమీద చర్చించుకుంటూంటే విని ఆనందించేవాడు శుక్రాచార్యులు.

కచుడు ఏ మాత్రం నిగ్రహం సడలకుండా ఉండడంకూడా ఆయన గ్రహించాడు. తన కూతురి తీరుకూడా ఆయన పరిశీలిస్తూనే ఉన్నారు.

కచుడు. దేవయాని అతి సన్నిహితంగా మెలగజొచ్చారు. గలగలమంటూ మాట్లాడుకుంటూ తోటలు. అడవుల వెంట ఇద్దరూ కలిసి తిరుగుతున్నారు.

అట్లా వారిద్దరు సన్నిహితంగా తిరిగి నప్పటికీ వారిద్దరి మనస్తత్వాలలో మాత్రం చాలా తేడా ఉంది.

ఒక రోజు సాయంకాలం గురుశిష్యులు నదీ తీరం వెంట నడుస్తున్నారు.

"కచా!" గురువుగారు పిల్చారు.

వెనకగా నడుస్తున్న కచుడు, "గురువుగారూ!" అంటూ ఆయన ముందు కొచ్చి చేతులు కట్టుకు అతి మర్యాదగా నిలబడ్డాడు.

"నువ్వు తెలుసుకోవాలని వచ్చిన సంజీవిని విద్యలోని రహస్యం ఒకటి నీకు ఇవ్వాళ చెప్పదలచుకున్నాను."

"తమ దయ,స్వామీ!"

"సంజీవిని విద్య ఒకరికి మాత్రమే తెలుస్తుంది. అంటే ఏమిటో తెలుసునా?"

తెలియదన్నట్లుగా తల అడ్డంగా ఊపాడు కచుడు.

"కచా! ఆ మంత్రం ఇతరు లెవరికి ఉపదేశించకూడదు. 'నేను' నీకు ఉపదేశించినట్లయితే ఆ విద్య నీకు వచ్చి, నువ్వు ఒక్కడివే ఆ విద్యను ప్రయోగించ వీలు అవుతుంది. నీకు ఉపదేశించిన తరవాత నే నా విద్యను ఎవరిమీదా ప్రయోగించలేను. అందులోని రహస్యం ఇదే!"

కచుడు రెప్పపాటు వెయ్యడంకూడా మరిచిపోయి ఆయనవంకే చూస్తున్నాడు. తన కున్న మహిమను తన్కరించేందుకు వచ్చినట్లుగా ఎంతో సామర్థ్యంతో చెప్పడం విని ఆశ్చర్య పడుతున్నాడు కచుడు.

సంజీవిని విద్య తెలిసిన వాడు రాక్షసుల కులగురువు. దాన్ని వశం చేసుకోవాలని వచ్చినవాడు రాక్షసుల విరోధులైన దేవతల కులగురువు పుత్రుడు. సంజీవిని విద్య కచునికి చెప్పినందువల్ల శుక్రాచార్యులు ఆ విద్య మహిమను పోగొట్టుకుంటాడు. ఏ శక్తివల్ల దేవతలను రాక్షసులు జయించ గలుగుతున్నారో ... ఆ విద్యను విరోధికి ధార పొయ్యడానికి ఒప్పుకునేటంత తెలివి తక్కువ వారా రాక్షసులు!

"ఎట్లాంటి పరిస్థితో అర్థం అయిందా, కచా?"

"అర్థం అయింది,గురువుగారూ! మీరు మీ ఇష్టంతో సంజీవిని ఉపదేశించే టంతవరకు ఓర్పుగా వేచి ఉంటాను, అయ్యా!" అంటూ దృఢంగా చెప్పాడు కచుడు.

"కచా! మనం సాధించా లనుకునేదానికి సాగించే సాధనలో ముందుకు పోతున్న కొద్ది అనేక విషమ పరిస్థితులను ఎదుర్కోవలసి ఉంటుంది. నువ్వు అతి జాగ్రత్తగా వ్యవహరించాలి సుమా!" అంటూ హెచ్చరించిన శుక్రాచార్యులు- ఆ హెచ్చరిక తనకు వర్తిస్తుందనే విషయం మరిచిపోయారు.

కొన్నాళ్ళ తరవాత ఒకనాటి సాయంత్రం!

ఏకాంతంగా కూర్చుని ఏదో ఆలోచిస్తూన్న తండ్రి దగ్గరకు కంట తడి పెడుతూ వచ్చింది దేవయాని.

కూతురి కంట తడికి కలవరపాటు చెందుతూ," ఎందుకమ్మా కన్నీరు?"అనడిగాడు.

"ఎందుకనో నా మనస్సు కలవరపాటు చెందుతోంది. నాన్నా!"

"ఎందుకనమ్మా?"

"చీకటి పడి చాలా సేపైంది. అడివికి వెళ్ళిన కచుడు తిరిగి రానేలేదు, నాన్నా!"

"నేను వెతికి పంపిస్తాను కాని, నువ్వు వెళ్ళమ్మా కూతుర్ని ఓదార్చి పంపించారు.

కూతురి కంట తడిలో ఆయన కేవో అర్థాలు గోచరించాయి.కచుడు ఎక్కడున్నాడు? మనస్సులోనే ప్రశ్నించుకుని, కళ్ళు మూసుకుని దివ్య దృష్టితో అడివి నంతటిని వెతుకుతున్నారు.

అక్కడ అక్కడ... ఆయనకి కనిపించిన దృశ్యం- ప్రాణం లేని కచుని కట్టె ఒక చోట పాతిపెట్టబడి ఉంది."ఓయీ, రాక్షస రాజా! నీ వినాశనాన్ని నువ్వే కోరి తెచ్చుకునే టట్లున్నావే? నువ్వు చేసింది చాలా తప్పు!" అనుకున్నాడు.

దేవతల కుల గురువైన బృహస్పతి కొడుకు కచుడు తమ కుల గురువు దగ్గర సంజీవిని నేర్చుకునేందుకు వచ్చినాడని తెలుసుకున్న రాక్షసరాజు కచుని శుక్రాచార్యులకు తెలియకుండా చంపి పాతిపెట్టమంటూ ఆజ్ఞాపించాడు. రాజాజ్ఞ నెరవేర్చడం జరిగింది.

శుక్రాచార్యులు అదంతా తన దివ్య దృష్టివల్ల తెలుసుకున్నాడు. తన సంజీవినీ విద్య కచుని

రాక్షసరాజు కచుని నాశనం చెయ్యాలని చేసిన ప్రయత్నం ఫలించలేదు. కచుని చంపి దహనం చేసి,ఆ బూడిదను మద్యంలో కలిపి శుక్రాచార్యులుకే కానుకగా సమర్పించాడు. ఆయన దాన్ని మహదానందంతో తాగేశాడు.

కచుడు ఇప్పుడు శుక్రాచార్యుల వారి కడుపులో ఉన్నాడు.

తన కడుపులో ఉన్న కచుని మళ్ళీ 'కచా అంటూ' పిలిచారు.

"గురువుగారూ" అంటూ పలికాడు.

"నువ్వు నా నుంచి కోరుకున్న దాన్ని పొందే కాలం సమీపించింది. నేను నిన్ను అర్థించే రోజు కూడా వచ్చింది, కచా!"


"అయ్యయ్యో! అట్లా అనకండి, గురువుగారు! మీరు నన్ను యాచించకూడదు ; ఆజ్ఞాపించాలి. నెరవేర్చేందుకు ఈ దాసుడు సిద్ధంగా ఉన్నాడు."

"నేను ఆజ్ఞాపించే స్థితిని పోగొట్టుకున్నాను. నేను నిన్ను సంజీవిని ప్రభావం వల్ల బతికిస్తాను. అప్పుడు నీకు ఈ సంజీవిని మంత్రం ఉపదేశిస్తాను. నువ్వు నా పొట్టచించుకుని బయటికి రా! వచ్చిన తరవాత నీ కుపదేశించిన సంజీవిని ప్రభావంతో నన్ను తిరిగి బతికించు. నన్ను తిరిగి బతికించమని ఎందు కడుగుతున్నానో తెలుసునా? నాకు నా పుత్రిక యందు నిర్వర్తించవలసిన బాధ్యతలు ఇంకా కొన్ని మిగిలిపోయాయి. అవి నెరవేర్చేందుకే నేను ఇంకా కొంత కాలం జీవించాలనుకుంటున్నాను. మరి నన్ను బతికిస్తావా?"

"అవశ్యం, అయ్యా!"

కచుడు అన్నమాట తప్పడనే నమ్మకం ఆయనకుంది. కళ్ళు మూసుకుని సంజీవినీ మంత్రం, జపించాడు. మళ్ళీ ఆయన కళ్ళు తెరిచేసరికి దేవతల కుండవలసిన సర్వాలంకారలతో కళ్ళు మూసుకు సంజీవినిని జపిస్తున్న కచుడు కనిపిస్తున్నాడు.

తను జపించి ఉపదేశించిన సంజీవిని ప్రభావం వల్ల తన పొట్టలో తిరిగి బతికిన కచుడు- పొట్టచించుకు బయటికి వచ్చి తనని మళ్ళీ బతికించాడని తెలుసుకున్న శుక్రాచార్యులు చాలా సంతో





షించాడు."కచా!" పుత్రవాత్సల్యంతో పిల్చాడు.

పద్మాలవంటి కళ్ళను తెరిచి రెండు చేతులు జోడించి నమస్కరిస్తూ గురువుగారి దగ్గరకు వచ్చి వంగి ఆయన పాదాలను రెండు చేతులతో ముట్టుకుని నమస్కరించాడు కచుడు.

కచుని పైకి లేవదీసి ఆలింగనం చేసుకుని ఆనందబాష్పాలు కార్చాడు రాక్షస కులగురువు."కచా! నీ మనోనిబ్బరంవల్లనే నువ్వు కోరుకున్నది సాధించ గలిగావు. నేను మద్యపానం చేసి నా విచక్షణాశక్తిని కోల్పోయాను. అందుకు తగిన ఫలితం అనుభవించాను. నువ్వింక దేవలోకానికి బయలుదేరు..." అంటూ శిష్యుడికి దేవలోకం వెళ్ళేందుకు అనుజ్ఞ ఇచ్చారు.

మళ్ళీ ఆయన పాదాలను అంటి నమస్కరించి, దేవయానితో చెప్పి వెళ్ళాలనుకుని కుటీరానికి వచ్చాడు.

కచుడు జరిగిన విషయాలేవీ చెప్పకుండా, తనకి దేవలోకం వెళ్ళేందుకు సెల విప్పించమంటూ అడిగాడు.




ఆమెకి చాలా బాధగా ఉంది. అతను తనతో ఇన్నాళ్ళు అతి సన్నిహితంగా తిరుగుతూ తన మీద చూపించినదంతా ఉత్త నటనేనా?ఆమె అతనిని ప్రేమించింది. అతని మాటతీరు దాన్ని బలపరిచేటట్లుగానే ఉండడంవల్ల అతనూ ఆమెను ప్రేమిస్తున్నాడనే అనుకుంది.

"నన్ను మోసం చేశావు!" కోపంగా అంది దేవయాని.

"నేను ఎవర్నీ మోసం చెయ్యలేదు."

"నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను. నన్ను పెళ్ళి చేసుకుని ఇక్కడే ఉండి పోవాలి మీరు!"

ఆ మాటలకు కచుడు బిగ్గరగా నవ్వాడు."దేవయానీ! ప్రేమ ఇద్దరి మనస్సులలో ఒకే కాలమందు జనించి ముడి పడేది. నన్ను నువ్వు ప్రేమిస్తున్నావని నే నెన్నడూ అనుకోలేదు. నువ్వు నాకు సోదరి వంటి దానివి. వేదశాస్త్రాధ్యయనం చేసిన నువ్వు ఈ రకంగా మాట్లాడడం సమంజసంగా లేదు."

"నన్ను పెళ్ళి చేసుకోకపోతే నిన్ను శపిస్తాను నేను!"

"విచక్షణాశక్తి కోల్పోకు, దేవయానీ! నీకున్న శక్తి సామర్థ్యాలు నాకూ ఉన్నాయి. నువ్వు శపిస్తా వన్న భయంతో నేను నిన్ను పెళ్ళి చేసుకునేందుకు ఒప్పుకుంటా ననుకోకు."

"ఇన్నాళ్ళ నుంచి నువ్వు మాట్లాడినదంతా ఉత్త అబద్ధం, నటన. నా తండ్రి దగ్గ రనుంచి సంజీవిని విద్య నేర్చుకునేందుకని ఆడిన నాటకం. కచా! నా తండ్రి దగ్గర నుంచి నువ్వు నేర్చుకున్న విద్య నీకు ఫలించకుండా పోవుగాక!" అంటూ శాపం ఇచ్చింది దేవయాని.

"దేవయానీ! ఉత్తమ వంశంలో పుట్టిన నువ్వు ఉత్తమ వంశస్థుని పెళ్ళి చేసుకోలేక, వైవాహిక జీవితం లో సంతోషపడలేకపోతావు. ఇదే నా శాపం. నీకు" అంటూ తిరుగు శాపం ఇచ్చాడు కచుడు.

కళ్ళు మూసుకున్న శుక్రాచార్యులు కచుని శాపం విని ఉలిక్కి పడి కళ్ళు తెరిచాడు.

"సోదరీ! కష్టంలోనుంచి కాపాడినవాడు, అన్నం పెట్టి ఆదరించిన వాడు, చదువు చెప్పిన గురువు... వీళ్ళందరు తండ్రితో సమానమైనవారు. గురుపుత్రికైన నిన్ను నేను సోదరిగా భావిస్తానే కాని, భార్యగా కాదు.

ను వ్విచ్చిన శాపం వల్ల సంజీవినీ మంత్రం నా కుపయోగించక పోవచ్చుగాక. నేను ఉపదేశించిన వారికి ఫలిస్తుంది కదా! సరే నే నింక బయలు దేరుతాను. నా కింక సెల విప్పించు, దేవయానీ!"

శుక్రాచార్యులు తన చూపులను కుటీరం వైపు ప్రసరింప చేశాడు. కచుడు బయటికి వస్తున్నాడు. అతని చేతిలో కల్లు కుండ ఉంది. దాన్ని కిందేసి పగల కొట్టి వెళ్ళిపోతున్నాడు.

"నాన్నా!" అంటూ పరిగెత్తుకు వచ్చిన కూతుర్ని మాట్లాడవద్దన్నట్లుగా చెయ్యి చూపించి కచుడు వెడుతున్న వైపే చూస్తూ- "అతి ప్రేమ, ఒక వైపునుంచే పుట్టే వలపు ప్రేమ, మద్యం... ఇవి మూడూ మనుష్యులను మత్తులో పడేస్తాయి. వాటిని ఎప్పుడూ అదుపులో ఉంచుకోవాలి" అంటూ తనలో తనే గొణుక్కున్నాడు రాక్షస కులగురువు శుక్రాచార్యులు.